Regd No H/NL 18

ఏడుప్రతి 50 పైసలు

శుక్రవారం 26-3-76

**భవనం అమ్మబడును**

తంటర్లాగపోరంలో డా. రామచంద్రారెడ్డి ఆస్పత్రి ప్రక్కనవున్న మూడంతస్తుల భవనం అమ్మబడును. 90 అంకణాల స్థలంలో 60 అంకణాల కట్టుబడి భవనం ఒకటి; 14 అంకణాల మిద్దె ఒకటి.

వివరాలకు:
పగడాల వెంకయ్య
బాలాజీనగర్ (రైస్‌మిల్లు ఎదురుగా)
నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకటరామానాయుడుగారు

సంపుటి 48 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 13

**సజా మైకా—ప్లైవుడ్**

సజా మైకా అందమైన డిజైన్లలో కావలసిన సైజులలో— ప్లైవుడ్ అన్ని సైజులలో, మందములో తగ్గింపు రేట్లకు ఎంత సరకైనా లభించును.

కనకదుర్గా ఇండస్ట్రీస్
రూం నం 39, ఏ. సి. బజార్
ట్రంకురోడ్డు - నెల్లూరు

# ముసలి నాయకుల మీదికి-కమ్యూనిస్టులను తగ్గించడానికి సంజయ్ ప్రయోగింప బడ్డాడా?



సంజయ్‌గాంధీ, ముఖ్యమంత్రి వెంగళరావు మధ్య నెల్లూరు యువకాంగ్రెస్‌వాది ఆనం వివేకానందకుమార్ రెడ్డి —తిరుపతి చిత్రం.

( మా హైదరాబాదు విలేఖరి )

అసెంబ్లీ బడ్జెటు సమావేశం ఈ వారంతో పూర్తవుతుంది సంప్రదాయం ప్రకారం అదనవు పద్దుల అంగీకారంతో, యీ సంవత్సరం బడ్జెటు పద్దుల మొత్తం గ్రాంటు వినియోగానికి అసెంబ్లీ ఆమోద ముద్రతో ప్రభుత్వం కొత్త ఆర్థిక సంవత్సరంలో అడుగు పెడుతుంది. కొత్త తెలుగు సంవత్సరం కూడా దానితోనే ప్రారంభం అవుతుంది

ఏవిధమయిన గాలి దుమారాలూ లేకుండా చాలా సాఫీగా సమావేశాలు జరిగాయి. ఈ రోజుల్లోనే మంత్రులకు, ముఖ్యమంత్రికి ఊపిరాడని కార్యక్రమాలు వచ్చినా, వాటినికూడా సమర్థించుకుంటూ అసెంబ్లీ కార్యకలాపాలు హుందాగా ప్రభుత్వం నడిపింది. దక్షిణాది, ఉత్తరాది సినీతారల క్రికెట్‌ను బ్రహ్మాండంగా ఏర్పాటు చేశారు పెద్దచిన్న భేదంలేకుండా అరవై డెబ్బైమంది ఆడ, మగతారలు పాల్గొన్నారు. ఇదిఒక కాలేజీ సహాయార్థం జరిగింది

ఈ సందర్భంలోనే సినీగోయర్సు ఎన్నికచేసిననటీనటులు, ఫిల్ములు, టెక్నిషయన్లకు బహుమతిప్రదానోత్సవాలు చేశారు. ఆర్థిక మంత్రి రంగారెడ్డి సినిమా కార్యక్రమాలన్నిటికీ పౌరోహిత్యం చేస్తూనే వున్నారు. అందుచేత దీనికికూడా బహూకృతి ప్రదానం ఆయనే చేశారు.

కాస్త వీలు దొరికినప్పుడల్లా మంత్రులు ఒక్కొక్కరుగా, మూకఉమ్మడిగా దేశాటనలుకూడా చేస్తూనేవున్నారు అటు నిరాడంబరతమీద ఉపన్యాసాలు సాగుతున్నా, మంత్రులు ఇళ్ళలో జరుగుతున్న పెళ్ళిళ్లలో, మంత్రులు హాజరవుతున్న పెళ్ళిళ్ళల్లో యీ నిరాడంబరత కనపడడంలేదు. సంఘంలో యీనాడు రాజకీయవాదులు, సినిమాలవారు నమూనాలుగా చలామణి అవుతున్నారు. వాళ్ళు ఆడంబరతవైపు మొగ్గు చూపుతుంటే ఎన్ని ఉపన్యాసాలు చెప్పుతున్నా ప్రయోజనం ఏమిటి? పెళ్ళిళ్ళు తక్కువగా నున్నా తిరుపతి పెళ్ళిళ్ళల్లోకూడా ఆడంబరత తప్పడం లేదు

అన్నిటికంటె హెచ్చు ఆడంబరంగా జరిగింది యువజన కాంగ్రెసు నాయకుడు సంజయ్‌గాంధీ గుంటూరు, తిరుపతి సందర్శన. పెద్ద జాతరగానే జరిగిపోయింది. కొత్తరకం కొలువులు సాగాయి లక్షల మందిని కృష్ణా, గుంటూరు జిల్లాలనుండి 'తోలుకొచ్చారు' మీటింగుకు. అన్నిబస్సులూ

—కొరవ 7 వ పేజీలో

స్వాగతం! స్వాగతం! స్వాగతం! సుస్వాగతం!

నలనామసంవత్సరానికిదే స్వాగతం - నలభీమ పాకానికిదే సంకేతం!

ఉగాది శుభావతరణ దివ్యతరుణంలో- మీకు ఇవే మా హార్దికాభినందనలు!

**హోటల్ మురళీకృష్ణ**

(మద్రాసు బస్టాండువద్ద - నెల్లూరు)

వంటలో శుచి.... కూరలో రుచి.... మర్యాదలో మంచి— ఇవి మీకు పంచిపెట్టడమే మా లక్ష్యంగా ఎంచి సాగిపోతున్నాము.

పరిశుభ్రమైన స్వీట్సు, సేవరీలను అందించే

**మురళీకృష్ణ స్వీట్స్**

అందుబాటులోనే వుంది.

రండి ఆరగించండి! ఆదరించండి! సంతృప్తిచెందండి!

